# 2. అభివృద్ధి భావనలు

అభివృద్ధి సంక్లిష్టమైనది.

అభివృద్ధి పట్ల అందరికీ ఒకే భావన ఉండదు.

ఎక్కువ రోజులు
పని, మెరుగైన
జీతం.- - -..




# భూమి లేని గ్రామీణ కార్మికుడు





# ధనిక రైతు




# వర్షాధార రైతు

మరింత ఆదాయం,
పిల్లల అభివృద్ధి....



భూమి ఉన్న కుటుంబంలోని గ్రామీణ మహిళ

మంచి ఉద్యోగం,
మంచి జీతం....



# పట్టణంలోని నిరుద్యోగ యువకుడు

విదేశాలలో చదువు,
సమాజంలో గుర్తింపు




# పట్టణ ప్రాంతంలోని ధనిక అబ్బాయి

సోదరునితో
సమానంగా స్వేచ్ఛ...



# పట్టణ ప్రాంతంలోని ధనిక అమ్మాయి



పిల్లలకు మంచి
చదువులు, జీవితం...

# గనిలో పనిచేసే ఆదివాసి



ఎక్కువ చేపలు దొరికి
మరింత ఆదాయం
రావాలి.

# చేపలు పట్టే వ్యక్తి

అభివృద్ధి పట్ల వీరందరికీ ఒకే భావన ఉందా?

లేదు, ప్రతి ఒక్కరికి వేర్వేరు కోరికలు ఉన్నాయి.

ఇద్దరు వ్యక్తులకు లేదా బృందాలకు పరస్పర విరుద్ధమైన కోరికలు ఉండవచ్చు.

దీనికి కొన్ని ఉదాహరణలు చెప్పండి.

# మానవాభివృద్ధి చరిత్ర పరిణామ కాలక్రమ సూచి



వేట, సేకరణ 200,000 సంవత్సరాలు

# వ్యవసాయం ప్రారంభించి 12,000 సంవత్సరాలు



# పారిశ్రామికీకరణ మొదలై 400 సంవత్సరాలు



తమిళనాడు రాష్ట్రంలోని తిరుణవెల్లి జిల్లా కుడంకుళం లో ప్రభుత్వం అణు విద్యుత్ కేంద్రం నెలకొల్పాలనుకుంది.



Pasuvanthanai
744
220
Courtallam
45B
lam
47
Nanjankulam
Kilimanoor
Ponmudi
Thoothukudi
Varkala
7A
Papanasam
Tirunelveli
Valavallan
Agasthyamalai
Kayalpatnam
7
Thiruvananthapuram
Nanguneri
Tiruchendur
47
Eruvadi
KOVALAM
Kulasekharapatnam
47
7
Poovar
47B
Eraniel
Kudankulam
Atomic Power Plant
Kanyakumari

# కుడంకుళం అణు విద్యుత్ కేంద్రం



దేశంలో నిరంతరం పెరుగుతున్న అణు విద్యుత్ అవసరాలు తీర్చడం దీని ప్రధాన ఉద్దేశ్యం.

ప్రజలు వారి భద్రత, రక్షణ, జీవనోపాధుల పరిరక్షణ కోసం అణు విద్యుత్ కేంద్ర స్థాపనకు వ్యతిరేకంగా ఉద్యమం మొదలుపెట్టారు.


STOP
KOODANKULAM
ATOMIC PLANT
SAVE OUR COASTAL LAND


SAVE OUR LIVES
SHUTDOWN
WHY ATOMIC PLANTS
YOUR AIM IS
WHY ATOMIC PLANTS
YOUR AIM IS
OMIC BOMBS
FALSE CA
GIVE
ATOMIC PLANTS
ARE
COOKERS OF
ATOMIC PLANTS
ARE
COOKERS OF
ATOM BOMBS
विकास के नाम पर
लोगों को उजाड़ना
बंद करो —
करो — ALL INDIA
STOP
KOODANKULAM
ATOMIC PLANT
SAVE OUR COASTAL LAND
O NUCLEAR POWER
WE WANT
OPLE'S POWER



శాస్త్రజ్ఞులు, పర్యావరణవేత్తలు, సామాజిక ఉద్యమకారులు ప్రజల పక్షాన నిలబడి దీనిని వ్యతిరేకించారు.

- తీర ప్రాంతాన్ని, దేశాన్ని రేడియోధార్మిక వినాశకర ప్రమాదం నుండి రక్షించాలని ఈ ప్రజలు కోరుకుంటున్నారు.
- కానీ ప్రభుత్వం ఈ ప్రాజెక్టు నిర్మాణానికి తగిన భద్రతా చర్యలు తీసుకుంటున్నామని ప్రాజెక్టు నిర్మాణం కొనసాగిస్తోంది.

1. కాబట్టి వేరువేరు వ్యక్తులకు వేర్వేరు అభివృద్ధి లక్ష్యాలు ఉండవచ్చు.

2. ఒకరికి అభివృద్ధి అయినది మరొకరికి విధ్వంసం కావచ్చు.

ఆఫ్రికాలోని ఐవరీకోస్ట్ దేశంలోని అబిద్ జాన్ పట్టణం లో ఒక ఓడ 500 టన్నుల విషపూరిత వ్యర్ధ పదార్ధాలను బహిరంగ ప్రదేశంలోనూ, సముద్రంలోనూ పారబోసింది.


IVORY
COAST
Atlantic
Ocean
Abidjan
©1992 MAGELLAN Geographix, Santa Barbara, CA





ఈ చెత్త నుండి వెలువడిన విషవాయువుల వల్ల తల తిప్పటం, దద్దుర్లు, స్పృహ కోల్పోవడం, విరోచనాలు వంటి సమస్యలు ఏర్పడ్డాయి.





## పిల్లలూ! ఒక్కసారి ఆలోచించండి.

దీనివల్ల ప్రయోజనం పొందేవాళ్ళు ఎవరు,పొందనివాళ్ళు ఎవరు?

ఈ దేశానికి అభివృద్ధి లక్ష్యాలు ఎలా ఉండాలి?

# ఆదాయం మరియు ఇతర లక్ష్యాలు

ప్రజలు ఆదాయాన్నే కాకుండా సమానత, స్వేచ్ఛ, భద్రత, ఇతరులనుంచి గౌరవం కుడా కోరుకుంటారు.

జీవించడానికి భౌతిక వస్తువులు మాత్రమే సరిపోవు.

జీవన నాణ్యత అభౌతిక అంశాలపై కూడా ఆధారపడి ఉంటుంది.

దేశాలను పోల్చడానికి ముఖ్యమైన ప్రామాణికాల్లో ఆదాయం ఒకటి.

ఎక్కువ ఆదాయం ఉన్న దేశాలు తక్కువ ఆదాయం ఉన్నదేశాల కంటే అభివృద్ధి చెందాయి.

## జాతీయాదాయం అంటే ఏమిటి?

**దేశంలోని ప్రజలందరి ఆదాయాన్నీ కలిపి జాతీయాదాయం అంటారు.**

**దేశాలను పోల్చడానికి ఇది సరైన ప్రామాణికం కాదు.**

# తలసరి ఆదాయం ఎలా లెక్కిస్తారు?

దేశం మొత్తం ఆదాయాన్ని జనాభాతో భాగిస్తే తలసరి ఆదాయం వస్తుంది. దీనినే సగటు ఆదాయం అని కుడా అంటారు.

# ప్రపంచ బ్యాంకు యొక్క ప్రపంచ అభివృద్ధి నివేదిక- 2012

( తలసరి ఆదాయంసంవత్సరానికి )

- అధిక ఆదాయ దేశాలు ---- 12,600 అమెరికా డాలర్లు లేదా అంతకంటే ఎక్కువ.
- మధ్య ఆదాయ దేశాలు ----- 1,035 నుండి 12,600 అమెరికన్ డాలర్ల మధ్య.
- తక్కువ ఆదాయ దేశాలు ------ 1,035 అమెరికన్ డాలర్ల కంటే తక్కువ.

పోలికకు సగటు ఉపయోగకరంగా ఉన్నా అది ప్రజల మధ్య అంతరాలను వెల్లడి చేయదు.

# రెండు దేశాలను పోల్చడం

| దేశం | 2001లో పౌరుల నెలసరి ఆదాయం ( రూపాయలలో ) | | | | | |
|---|---|---|---|---|---|---|
| | I | II | III | IV | V | సగటు |
| దేశం 'క' | 9500 | 10500 | 9800 | 10000 | 10200 | |
| దేశం 'గ ' | 500 | 500 | 500 | 500 | 48000 | |

# కొన్ని రాష్ట్రాల తలసరి ఆదాయం

| రాష్ట్రం | 2012లోతలసరిఆదాయం ( రూపాయలలో ) |
|---|---|
| పంజాబ్ | 78,000 |
| హిమాచల్ ప్రదేశ్ | 74,000 |
| బీహార్ | 25,000 |

తలసరి ఆదాయాన్ని అభివృద్ధికి ప్రామాణికంగా తీసుకుంటే పంజాబ్ అత్యంత అభివృద్ధి చెందిన రాష్ట్రంగాను, బీహార్ తక్కువ అభివృద్ధి చెందిన రాష్ట్రంగాను పరిగణిస్తారు.

# కొన్ని రాష్ట్రాలకు సంబంధించిన తులనాత్మక గణాంకాలు

| రాష్ట్రం | శిశుమరణాల రేటు 1000కి ( 2006 ) | అక్షరాస్యత శాతం ( 2011 ) | నికర హాజరు శాతం ( 2006 ) |
|---|---|---|---|
| పంజాబ్ | 42 | 77 | 76 |
| హిమాచల్ ప్రదేశ్ | 36 | 84 | 90 |
| బీహార్ | 62 | 64 | 56 |

# IMR – Infant Mortality Rate

**సజీవంగా పుట్టిన ప్రతీ వెయ్యిమంది పిల్లలలో సంవత్సరం పూర్తి అయ్యేసరికి ఎంతమంది చనిపోతున్నారో తెలియచేసే సంఖ్యను IMR (శిశు మరణాల రేటు) అంటారు.**




**అక్షరాస్యతా శాతం: 7 సంవత్సరాలు**

**అంతకు మించిన వయసు వాళ్ళలో అక్షరాస్యతను ఇది తెలియ చేస్తుంది.**

**నికర హాజరు శాతం: 6-17 సంవత్సరాల**

**వయస్సు పిల్లలలో బడికి హాజరవుతున్న పిల్లల శాతం.**


హిమాచల్ ప్రదేశ్
పంజాబ్
బీహార్

పంజాబ్ లోని తలసరి ఆదాయం హిమాచల్ ప్రదేశ్ లోని తలసరి ఆదాయం కంటే ఎక్కువ.

అయినప్పటికీ కొన్ని కీలక రంగాల్లో పంజాబ్ ప్రజలు ఎందుకు వెనుకబడి ఉన్నారు?

డబ్బు ఉన్నప్పటికీ బాగా జీవించడానికి అవసరమైన వస్తువులు, సేవలు మనం కొనుక్కోలేక పోవడమే దీనికి కారణం.

అక్షరాస్యతా శాతాన్ని పెంచడానికి అవసరమైన అన్ని సౌకర్యాలను ప్రభుత్వం కల్పించాలి.



కొన్ని రాష్ట్రాలలో మౌలిక ఆరోగ్య సదుపాయాలు ప్రభుత్వం కల్పించడం వల్ల అక్కడ శిశుమరణాలు తక్కువగా ఉన్నాయి.



కొన్ని రాష్ట్రాల్లో ప్రజా పంపిణీ వ్యవస్థ సక్రమంగా పనిచేయడం వల్ల అక్కడి ప్రజల ఆరోగ్యం, పోషకాహార స్థాయి మెరుగ్గా ఉన్నాయి.



# మానవ అభివృద్ధి నివేదిక

- అభివృద్ధిని తెలియచేయడానికి ఆదాయం ఒక్కటే సరిపోదు.
- ప్రతీ సంవత్సరం UNDP మానవాభివృద్ధి నివేదికను ప్రచురిస్తుంది.
- అది ప్రజల విద్యాస్థాయి,ఆరోగ్యస్థితి, తలసరి ఆదాయాలను బట్టి వివిధ దేశాలను పోలుస్తుంది.


# 2013లో కొన్ని దేశాల మానవాభివృద్ధి నివేదిక

| దేశం | తలసరి ఆదాయం డాలర్లలో | ఆయుఃప్రమాణం సంవత్సరాలలో | సగటున బడిలో గడిపిన సంవత్సరాలు | పాఠశాల విద్యలో ఉండే సంవత్సరాలు | ప్రపంచ మానవాభివృద్ధి సూచికలో స్థానం |
|---|---|---|---|---|---|
| శ్రీలంక | 5170 | 75.1 | 9.3 | 12.7 | 92 |
| ఇండియా | 3285 | 65.8 | 4.4 | 10.7 | 136 |
| పాకిస్తాన్ | 2566 | 65.7 | 4.9 | 7.3 | 146 |
| మయన్మార్ | 1817 | 65.7 | 3.9 | 9.4 | 149 |
| బంగ్లాదేశ్ | 1785 | 69.2 | 4.8 | 8.1 | 146 |
| నేపాల్ | 1137 | 69.1 | 3.2 | 8.9 | 157 |
| | | | | | |

# HDI - Human Development Index.

## ఆయుఃప్రమాణం అనగానేమి?

**పుట్టిననాటి నుండి ఒకవ్యక్తి సగటున జీవించే కాలం.**


Very High
High
Medium
Low
Data unavailable

# శ్రీలంక వంటి చిన్నదేశం ప్రతీ అంశంలోనూ మనకంటే ఎంతో ముందు ఉండటం ఆశ్చర్యంగా లేదూ?




# హిమాచల్ ప్రదేశ్ లో పాఠశాల విద్యా విప్లవం



హిమాచల్ ప్రదేశ్

భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చేనాటికి హిమాచల్ ప్రదేశ్ లో విద్యార్థాయి చాలా తక్కువగా ఉండేది.




# హిమాచల్ ప్రదేశ్ లో పాఠశాలల విస్తరణ ఎందుకు సవాలుగా ఉంది

- కొండ ప్రాంతం కావడం వల్ల,
- చాలా గ్రామాలలో జనసాంద్రత తక్కువగా ఉండటం వల్ల.



హిమాచల్ ప్రదేశ్ ప్రభుత్వం, అక్కడి ప్రజలు విద్యపై ఎంతో ఆసక్తి చూపారు.



# హిమాచల్ ప్రదేశ్ లో పాఠశాల విద్యకు దోహదం చేసిన అంశాలు.

- చాలా వరకు విద్య ఉచితం.
- పాఠశాలలో ఉపాధ్యాయులు, తరగతి గదులు, మరుగుదొడ్లు, తాగునీరు  వంటి కనీస సదుపాయాలు ఉండేలా ప్రభుత్వం చూసింది.
- తర్వాతి కాలంలో ఈ సదుపాయాలు మెరుగు పరిచారు.
- మరిన్నిపాఠశాలలు తెరిచి, ఉపాధ్యాయులను నియమించారు.
- పాఠశాల విద్యలో 10 సంవత్సరాలు గడపడం నియమంగా మారింది.
- ప్రతీ విద్యార్థి పై  ఇక్కడి ప్రభుత్వం 2,005 రూపాయలు ఖర్చు పెడుతోంది.

# హిమాచల్ ప్రదేశ్ లో లింగ వివక్షత తక్కువ .



ఈ రాష్ట్రంలో శిశుమరణాల రేటు మగపిల్లలలో కంటే ఆడపిల్లల్లో తక్కువ. ఇక్కడి మహిళలు ఉద్యోగాలు కూడా చేస్తున్నారు.



వారు ఆర్థిక స్వాతంత్ర్యాన్ని,
ఆత్మ విశ్వాసాన్ని కలిగి ఉంటారు.

ఇక్కడి మహిళలు వివాహం తర్వాత
కూడా తమ కుమార్తెలు ఉద్యోగం
చేయాలని కోరుకుంటారు.

వారు సామాజిక జీవితంలోను, గ్రామ రాజకీయాలలోనూ చురుగ్గా పాల్గొంటారు.

ఇక్కడ మహిళా మండలులు కూడా చురుకుగా పనిచేస్తాయి.

# హిమాచల్ ప్రదేశ్ ప్రగతి

| | హిమాచల్ ప్రదేశ్ | | ఇండియా | |
|---|---|---|---|---|
| | 1993 | 2006 | 1993 | 2006 |
| 5 సంవత్సరాల కంటే ఎక్కువ కాలం బడికి వెళ్ళిన ఆడపిల్లల శాతం | 39 | 60 | 28 | 40 |
| 5 సంవత్సరాల కంటే ఎక్కువ కాలం బడికి వెళ్ళిన మగ పిల్లల శాతం | 57 | 75 | 51 | 57 |

భారతదేశం మొత్తంగా కంటే హిమాచల్ ప్రదేశ్ లో పాఠశాల విద్య విస్తరణ, అభివృద్ధి గణనీయంగా ఉన్నాయి.

Thank You!!!!! 

SRIJAYA MANEM